TELANGANA
RESOURCE CENTRE

"CHANDRAM" 490, St.No.11, Himayatnagar, Hyderabad-29 Mobile: 9030626288
E-mail: trchyd@gmail.com Website: www.trchyd.org

# "తెలంగాణ ప్రజల ఆకాంక్షలు-రాజకీయ పార్టీల వైఖరి"

హైదరాబాద్, ఏప్రిల్ 19:

**తెలంగాణ రిసోర్స్ సెంటర్** ఆధ్వర్యంలో శనివారం 'చంద్రం' భవన్‌లో "భవిష్యత్ తెలంగాణ -ప్రజల ఆకాంక్షలు" అనే అంశంపై చర్చా కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ఎన్ జీవన్ కుమార్ అధ్యక్షత వహించారు. ప్రొఫెసర్ జి. హరగోపాల్, శ్రీ తడకమళ్ళ వివేక్, ప్రొఫెసర్ సంకసాల మల్లేష్, ప్రొఫెసర్ కె. లక్ష్మి, ప్రొఫెసర్ ఐ. తిరుమలి... ప్రధాన వక్తలుగా పాల్గొన్నారు.

ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్రం ఎందుకు అనే అంశంపై చాలా చర్చలు జరిగాయి. ఆ కారణాలు తెలుసుకున్నాక ప్రజలు ఉద్యమంలోకి వచ్చారు. ఇన్ని సంవత్సరాల పోరాటం తర్వాత తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు జరుగుతోంది. రాష్ట్ర ఏర్పాటు తర్వాత కూడ ఇక్కడి ప్రజలకు సంపూర్ణ హక్కులుగానీ, పరిపాలన గానీ లేకుండా రాష్ట్రాన్ని ఏర్పాటు చేశారు. ఇటువంటి పరిస్థితిలో ఎన్నికలు జరుగుతున్నాయి. అన్ని పార్టీలు తమ మేనిఫెస్టోలను విడుదల చేశారు. మరోవైపు ప్రజా సంఘాలు, సంస్థలు, వేదికలు, వ్యక్తులుకూడా ప్రణాళికలు సిద్ధం చేశారు. ఈ రెండింటి మధ్య చాలా తేడా ఉంది. ప్రజలు ఉద్యమం చేసింది కేవలం పది జిల్లాలతో కూడిన ఒక రాజముద్ర కోసం కాదు. ఈ 60 సం॥లలో జరిగిన వివక్ష, దోపిడీ, ఆకలి చావులు ఉండకూడదని, నీళ్ళు, నిధులు, నియామకాలు మనవి మనకే కావాలి అనే ఆకాంక్షలతో మొదలైన ఉద్యమం అనేక అంశాలపైన డిమాండ్లను లేవనెత్తింది. ఇక్కడి భూమి, సంస్కృతి, వృత్తులు, కార్మికులు, విద్యార్థులు, మహిళలు ముఖ్యంగా హైద్రాబాద్ నగరం, కుటీర పరిశ్రమలు లాంటి అనేక ఆకాంక్షలు ఒక దగ్గర చేరి తెలంగాణ ఒక ఉద్యమంగా ఎగసిపడింది. స్వయం పాలన, ఆత్మ గౌరవం నినాదంతో ఉద్యమం నడుస్తుంటే తెలంగాణకై ఓ పార్టీ పుట్టింది. ఆ తర్వాత అన్ని పార్టీలు తెలంగాణ రాష్ట్రం కావాలన్నాయి. కొన్ని పార్టీలు తెర వెనుక కుట్ర చేశాయి. ఏది ఏమైనా తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు జరుగుతుంది. పోరాటానికి విరుద్ధంగా ఈరోజు హైద్రాబాద్ ఇంకా విస్తరించి మళ్ళీ రింగ్ రోడ్డు వేశ్తాం అంటున్నారు. మరోవైపు పోలవరం ముంపు గ్రామాలుగా గుర్తించిన (ఆం.ప్ర.జి.వొ.ఎమ్.ఎన్.నం.111/2005 ఆధారంగా) 205 గ్రామాలను తెలంగాణ నుండి వేరు చేసి సీమాంధ్రలో కలిపారు. అలాగే రాజ్యసభలో ఆర్డినెన్స్ ప్రకటన చేసి తద్వారా 7 మండలాలను మొత్తంగా కూడా సీమాంధ్రకే తరలించే ప్రయత్నం జరిగింది. ఈ తెలంగాణలోని ఆదివాసులను గురించి ఏ పార్టీ మాట్లాడటం లేదు. మరోవైపు వలసలు, గల్ఫ్ బాధితులు, నిరుద్యోగుల సమస్యలు లాంటివి చాలా ఉన్నాయి. వీటన్నింటికీ పరిష్కారం లభించాలని ప్రజలు కోరుకుంటున్నారు. రాష్ట్రంలో రైతులు పిట్టల్లా రాలిపోతున్నారు. విద్య, వైద్యం రెండు రంగాలు ప్రజల జీవనానికి మౌలికమయిన రెండు అవసరాలను వ్యాపారమయం చేసేశారు. విద్యా సంస్థలలో

"CHANDRAM" 490, St.No.11, Himayatnagar, Hyderabad-29 Mobile: 9030626288
E-mail: trchyd@gmail.com Website: www.trchyd.org

కనీస నదుపాయాలు లేకుండా చేశారు. వీటిని పునరుద్ధరించాలి. ప్రధానంగా భుమిని పరిరక్షించుకోగలిగి, వాటిని పంట భూములుగా చేసుకుని ఆ ఆదాయాన్ని పెట్టుబడిగా మార్చుకోగలగాలి. తద్వారా పరిశ్రమలను అభివృద్ధి చేసి, నిరుద్యోగాన్ని నిర్మూలించాలి. ఫ్లోరోసిస్ సమస్య లేని తెలంగాణ కావాలని, అటువైపుగా ప్రజలను, పార్టీలను మళ్ళించాలని వక్తలు పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో కొమ్మిడి నర్సింహా రెడ్డి, చల్లా కృష్ణా రెడ్డి, మల్లిక్, పిట్టల శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

బోనకుర్తి సోమేశ్వర్
కో ఆర్డినేటర్, టీఆర్సి